Neti Velugu నేటి వెలుగు

నేటి సమాజం... నేటి వెలుగు...

RNI NO. TELTEL/2023/88559

www.epaper.netivelugu.com

తెలుగు దినపత్రిక

netivelugu63@gmail.com

పాఠకులకు గమనిక

దసరా పర్వదినం సందర్భంగా

21-10-26 , 22-10-26

పత్రికకు సెలవు.

తదుపరి సంచిక 23-10-26

యథావిధిగా వెలువడుతుంది.

యాజమాన్యం



నల్గొండ | సంపుటి : 3 | సంచిక : 189 | పేజీలు : 8 | అక్టోబర్ 20 మంగళవారం 2026 | వెల రూ. 4.00/-

NALGONDA | VOL:3 | ISSUE: 189 | PAGES:8 | TUESDAY OCTOBER 20 2026 | Rs. 4:00



తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. పొదుపు బాటలో ప్రభుత్వం!

- ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్
- ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల వాడకంపై ఆంక్షలు
- పరిశ్రమలకు విద్యుత్ కోతలు ఉండవని స్పష్టం చేసేన ప్రభుత్వం
- తాగునీటి కొరత నివారణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- హైదరాబాద్‌లో అక్రమ నీటి మోటార్లపై ప్రత్యేక తనిఖీలు

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో విద్యుత్, నీటి వినియోగం గణనీయంగా పెరిగింది. మరోవైపు ఉత్పత్తి, లభ్యత ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పొదుపు చర్యలతో పాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసేందుకు భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకాన్ని తగ్గించాలని ఆదేశాలు సిద్ధమైంది. ఇందులో జారీ చేసింది. సోమవారం ప్రభుత్వ

(మిగతా 2వ పేజీలో..)

ఓటర్ల జాబితాతో బీజేపీ కుట్ర: అఖిలేశ్ యాదవ్

- దొంగ ఓట్లను చేర్పిస్తూ, ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని అఖిలేశ్ విమర్శ
- పోలింగ్ బూత్‌ల వద్ద కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- మోసం, నిజాయతీ లేకపోవడాన్నే బీజేపీ తన బలంగా భావిస్తుందని వ్యాఖ్య

సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ కుట్రపూరితంగా ఓటర్ల జాబితాను తారుమారు చేస్తోందని, దొంగ ఓట్లను చేర్పించడంతో పాటు ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తోందని ఆయన విమర్శించారు. లక్నోలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పోలింగ్ బూత్‌ల వద్ద పార్టీ కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అవకతవకలు గుర్తిస్తే వెంటనే అధికారులకు

(మిగతా 4వ పేజీలో..)



రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం రేవంత్ దసరా శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం విజయదశమి శుభాకాంక్షలు

చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని వెల్లడి

ప్రతి ఒక్కరికీ అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని ఆకాంక్ష

జమ్మి ఆకులను బంగారంగా భావించడం మన సంప్రదాయమన్న సీఎం

రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన



(మిగతా 2వ పేజీలో..)

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

- **నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్**
- **లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక**
- **మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని



(మిగతా 2వ పేజీలో..)

కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కమిటీ చైర్మన్ బాధ్యతలు
- కమిటీలో మొత్తం ఆరుగురు మంత్రులకు చోటు
- కరవు పరిస్థితులను పర్యవేక్షించి ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్న కమిటీ

రాష్ట్రంలో నెలకొన్న కరవు, ఎల్ నినో పరిస్థితులను సమీక్షించి, నివారణ చర్యలు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరుగురు మంత్రులతో



(మిగతా 2వ పేజీలో..)

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..

కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు

మహేశ్ గౌడ్, పాంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు

నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్



(మిగతా 2వ పేజీలో..)

నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
తెలుగు దినపత్రిక
పి. నవీన్ కుమార్ గౌడ్
ఎడిటర్ & పబ్లిషర్

తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. ముందుపు బాటలో ప్రభుత్వం!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ మేరకు ఉన్నతాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.పగటి వేళల్లో అత్యవసరమైతే తప్ప ఎయిర్ కండిషనర్లను (ఏసీ) వినియోగించవద్దని, వాటిని కూడా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్దే నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాలని ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ఆశాజనకంగా లేనప్పటికీ, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరాయంగా సరఫరా అందిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, పారిశ్రామిక యాజమాన్యాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అన్ని థర్మల్ పవర్ స్టేషన్లలో విద్యుత్ ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే తాగునీరు, విద్యుత్ కొరతను నివారించేందుకు క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంజయ్ జాజు సూచించారు. ఈ అంశంపై త్వరలోనే అఖిలపక్ష సమావేశం, కేబినెట్ సబ్-కమిటీ భేటీ నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

నీటి కష్టాలు.. అక్రమ మోటార్లపై ఉక్కుపాదం

స్థానిక నీటి వనరుల నుంచి వ్యవసాయానికి అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడేస్తుండటంతో, విద్యుత్ లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఇంధన శాఖ అధికారులు సమావేశంలో వివరించారు. మంజీరా, సింగూరు రిజర్వాయర్ల నుంచి నీటి లభ్యత లేకపోవడంతో, అక్కడి నుంచి అందాల్సిన 110 మిలియన్ గ్యాలన్ల నీటిని మిషన్ భగీరథ (60 MGD), కృష్ణా నది వంటి ప్రత్యామ్నాయ వనరుల ద్వారా సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు.హైదరాబాద్‌లో తాగునీటి అవసరాలకు తప్ప నిర్మాణాలకు, ఇతర పనులకు కొత్త బోర్ల తవ్వకానికి అనుమతులు మంజూరు చేయవద్దని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ స్పష్టం చేశారు. నగరంలో మున్సిపల్ నల్లా కనెక్షన్లకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడ్పతున్న వారిపై 'హైడ్రా' సహకారంతో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 1 నుంచి నిర్మాణాలకు గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని (ఎస్‌టీపీ వాటర్) సరఫరా చేయనున్నట్లు ప్రకటించారు. రంగారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని, తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మరో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు.

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్

తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన

స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు.కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది.తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది.నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం రేవంత్ దసరా శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

విజయానికి ప్రతీక అయిన ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో ధైర్యం, ధర్మ నిష్ఠ, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు విశిష్ట స్థానం ఉందని అన్నారు. పండుగనాడు జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం మన ప్రత్యేక సంప్రదాయమని గుర్తు చేశారు.వీరితో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా వేర్వేరు ప్రకటనల్లో రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓటర్ల జాబితాతో బీజేపీ కుట్ర: అఖిలేశ్ యాదవ్

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేయాలని సూచించారు. "మోసం, నిజాయతీ లేకపోవడాన్నే బీజేపీ తన బలంగా భావిస్తుంది. అందుకే ఇలాంటి కుట్రలకు పాల్పడుతోంది" అని అఖిలేశ్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిన తర్వాత అఖిలేశ్ ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలే వేల కోట్లు ఖర్చుపెట్టి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) పూర్తి చేసిన తర్వాత, మళ్లీ ఇప్పుడు ూూ= అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం బీజేపీకి అనుకూలంగా జాబితాను మార్చేందుకేనని ఆయన ఆరోపించారు.



కరవు, ఎల్ నినో ఎఫెక్ట్.. రంగంలోకి దిగిన టీజీ ప్రభుత్వం, ఆరుగురు మంత్రులతో కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.ఈ సబ్ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సభ్యులుగా ఉన్నారు. ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు ప్రత్యేక ఆహ్వానితుడిగా వ్యవహరించనుండగా, ప్రణాళికా శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.రాష్ట్రవ్యాప్తంగా కరవు పరిస్థితులను ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. సంబంధిత శాఖలకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు, తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తుంది. నైరుతి రుతుపవనాల సమయంలో రాష్ట్రంలో 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో అనేక మండలాల్లో కరవు ఛాయలు అలుముకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కరవు నివారణ చర్యలపై దృష్టి సారించి, ఈ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది.



విజయ్ పార్టీకి రూ.13.3 కోట్ల విరాళాలు.. 99 శాతం ఇద్దరు మంత్రుల నుంచే!

- విజయ్ టీవీకేకు 2025-26లో రూ.13.3 కోట్ల విరాళాలు
- మొత్తం విరాళాల్లో ఆధవ్ అర్జున, ఆర్‌వీ రంజిత్‌కుమార్ నుంచే 99 శాతం విరాళాలు
- రూ.8.2 కోట్లు అందించిన ఆధవ్ అర్జున
- రంజిత్‌కుమార్ రూ.5 కోట్ల విరాళం
- అన్నాడీఎంకేకు రూ.161.35 కోట్లు, డీఎంకేకు రూ.191.19 కోట్ల విరాళాలు



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి 2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.13.3 కోట్ల స్వచ్ఛంద విరాళాలు అందాయి. ఈ మొత్తంలో దాదాపు 99 శాతం ఇద్దరు మంత్రుల నుంచే వచ్చినట్లు భారత ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాలు వెల్లడిస్తున్నాయి. క్రీడలు, ప్రజాపనుల శాఖ మంత్రి ఆధవ్ అర్జున, మరో మంత్రి ఆర్‌వీ రంజిత్‌కుమార్ ఈ విరాళాల్లో ప్రధాన భాగస్వాములుగా ఉన్నారు.ఎన్నికల సంఘానికి సమర్పించిన వివరాల ప్రకారం.. ఆధవ్ అర్జున రూ.8.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. రంజిత్‌కుమార్ రూ.5 కోట్లు అందించారు. దీంతో పార్టీకి అందిన మొత్తం విరాళాల్లో అర్జున వాటా 60 శాతానికి పైగా ఉంది. టీవీకేకు అత్యధికంగా విరాళం ఇచ్చిన వ్యక్తిగా ఆయన నిలిచారు. ఈ ఇద్దరి విరాళాలతో పాటు మరో రెండు విరాళాలు కూడా పార్టీకి అందాయి. తూత్తుకుడి జిల్లా లయన్స్ టౌన్‌లో ఉన్న స్నో షో సంస్థ రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇచ్చింది. అదే చిరునామాలో నమోదైన స్నో ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ సంస్థ కూడా మరో రూ.5 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అందించింది. ఓవరాల్ గా ఈ నాలుగు విరాళాల మొత్తం రూ.13.3 కోట్లుగా ఉంది.ఇదిలా ఉండగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో అన్నాడీఎంకే సుమారు రూ.161.35 కోట్ల స్వచ్ఛంద విరాళాలు అందుకున్నట్లు ఎన్నికల సంఘం గణాంకాలు వెల్లడించాయి. ఇందులో టైగర్ అసోసియేట్స్ సంస్థ రూ.135 కోట్లతో అతిపెద్ద విరాళదారుగా నిలిచింది.డీఎంకేకు ఇదే ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.191.19 కోట్ల విరాళాలు అందాయి. ఆ పార్టీకి కూడా టైగర్ అసోసియేట్స్ అత్యధికంగా రూ.125 కోట్లు ఇచ్చింది. కోల్‌కతాకు చెందిన ఈ లాటరీ సంస్థకు, తమిళనాడు లాటరీ వ్యాపారవేత్త శాంటియాగో మార్టిన్‌కు వ్యాపార సంబంధాలు ఉన్నట్లు కంపెనీ రికార్డులు సూచిస్తున్నాయి. ఆ సంస్థలో నియమిత భాగస్వామిగా ఉన్న సుబ్బయన్ నాగరాజన్.. మార్టిన్‌కు చాలాకాలంగా వ్యాపార సహచరుడిగా ఉన్నట్లు సమాచారం.సుప్రీంకోర్టు 2024 ఫిబ్రవరిలో ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆ బాండ్లను అత్యధికంగా కొనుగోలు చేసిన సంస్థగా మార్టిన్‌కు చెందిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ సంస్థ నిలిచింది. పథకం రద్దు తర్వాత బహిర్గతమైన వివరాల ప్రకారం.. ఈ సంస్థ ఎన్నికల బాండ్ల ద్వారా డీఎంకేకు రూ.509 కోట్ల విరాళాలు అందించింది.

అందరి సహకారంతో వెట్టిచాకిరిని నిర్మూలించాలి





● జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ, అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి:

జిల్లాలో వెట్టిచాకిరి, బానిసత్వాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో అసంఘటిత రంగ కార్మికులు, వెట్టిచాకిరి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెట్టిచాకిరి నిర్మూలనకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వెట్టిచాకిరి, బానిసత్వం అనాదిగా కొనసాగుతున్న సామాజిక రుగ్మతలని పేర్కొన్నారు. వీటి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచార రథాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.ఈ ప్రచార రథాలు 20 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సంతలు, గ్రామ చావళ్లు, జనసమ్మర్థం అధికంగా ఉండే ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తాయని వెల్లడించారు. కళాకారుల పాటలు, దృశ్యరూపకాలు, కరపత్రాలు, గోడపత్రికల ద్వారా వెట్టిచాకిరి, బానిసత్వం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు.జిల్లా ప్రజలు వెట్టిచాకిరి పట్ల అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో వెట్టిచాకిరి ఆనవాళ్లు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఎక్కడైనా వెట్టిచాకిరి జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే లిటోల్ఫ్రీ నంబర్ 08069434343కి కు తెలియజేయాలని సూచించారు.వెట్టిచాకిరి, బానిసత్వ నిర్మూలనకు కార్మిక, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అన్ని శాఖలు, ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే ఈ సామాజిక సమస్యను నిర్మూలించగలమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, కార్మిక శాఖ ఉప కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్, సహాయ కమిషనర్లు పి. అరుణ, సయ్యద్ మొయిజుద్దీన్, జిల్లా సంక్షేమ అధికారి లావణ్య, ఏహెచ్‌టీయూ అంజలి, సీడబ్ల్యూసీ చైర్మన్ చింతా కృష్ణ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి గణేష్, కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో నేపథ్యంలో రైతులకు విస్తృతంగా బ్యాంకింగ్ సేవలు





రుణాల మంజూరులో అలసత్వం వద్దు.. మొండి బకాయిల తగ్గింపుపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్, ఎన్‌డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జి బి. చంద్రశేఖర్

నల్గొండ, అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి

ఎల్‌నినో నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు విస్తృతంగా బ్యాంకింగ్ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్, నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (ఎన్‌డీసీసీబీ) పర్సన్ ఇన్‌చార్జి బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బ్యాంకులో వసూలు కాని మొండి బకాయిలను (ఎన్‌పీఏ) తగ్గించేందుకు బ్రాంచ్ మేనేజర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సోమవారం నల్గొండ క్లాక్‌టవర్ సమీపంలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బ్రాంచ్ మేనేజర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన రుణాలను మంజూరు చేయడంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. ప్రతి బ్రాంచ్‌లో డిపాజిట్ల సేకరణను పెంచి, రూ.100 కోట్ల లక్ష్యాన్ని చేరుకునేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.రైతుల అవసరాలకు అనుగుణంగా రుణ సదుపాయాలు కల్పిస్తూ బ్యాంకు పనితీరును మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ రంగానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించడంతో పాటు, రైతులకు బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు చిన్న మొత్తాల్లో రుణాలు అందించడం ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాలు వ్యాపారాలు, ఇతర ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే సమయంలో అవసరమైన రుణ సహకారం అందిస్తే వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటంతో పాటు బ్యాంకుపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు.బ్యాంకు రుణాల మంజూరు, డిపాజిట్ల సేకరణ, మొండి బకాయిల వసూళ్లపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో బ్యాంకు సీఈఓ శంకర్రావు, జాయింట్ రిజిస్ట్రార్ మైఖేల్ బోస్, జనరల్ మేనేజర్ నర్మద, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, బ్యాంకు సీనియర్ అధికారులు, వివిధ బ్రాంచ్‌ల మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తకు కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శ



నల్లగొండ అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి

కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త అమురోజు నరసింహ ప్రమాదంలో గాయపడి, శస్త్రచికిత్స అనంతరం నల్లగొండలోని స్థానిక పెరుమాళ్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నేడు ఆసుపత్రికి వెళ్లి నరసింహను పరామర్శించారు.నరసింహ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అలాగే నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నరసింహ త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యాదగిరి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు కట్ట స్వామి, కట్ట యాదయ్య, ఐతగోని వెంకన్న, అమురోజు యాదయ్య, బొల్లం నరసింహ, బొమ్మకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి:



రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఈ పండుగ శుభాలను తీసుకురావాలని కోరారు. పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించుకుంటూ దసరా పండుగను జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, ప్రజల ఆశయాలు నెరవేరాలని మంత్రి కోమటిరెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.

రంగారెడ్డి జిల్లాలో ప్రజావాణికి 33 ఫిర్యాదులు



పెండింగ్‌లో పెట్టకుండా అర్జీలను తక్షణమే పరిష్కరించాలి: డీఆర్ఓ శారదాదేవి

రంగారెడ్డి జిల్లా 19 నేటి వెలుగు ప్రతినిధి :

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డీఆర్ఓ శారదాదేవికి వివరించి అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం లి33 ఫిర్యాదులులి అందాయి.ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించే అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి :



విజయదశమి (దసరా) పండగ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి, ఐఏఎస్ హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులను, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని, ప్రజలందరూ ఈ పండుగను శాంతియుత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య మరియు సోదరభావంతో జరుపుకోవాలని, ప్రతి అడుగు విజయవంతం కావాలని కోరుకున్నారు.

నేటి వెలుగు
నేటి సమాజం... నేటి వెలుగు...
తెలుగు దినపత్రిక
పి. నవీన్ కుమార్ గౌడ్

ఆపదమిత్ర వాలంటీర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

అర్హత గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నల్గొండ జిల్లా అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి

నల్గొండ జిల్లాకు చెందిన యువతీ యువకులకు ఆపదమిత్ర వాలంటీర్ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేరా యువ భారత్ కేంద్రం నల్గొండ జిల్లా యువజన అధికారి గౌతమ్ రెడ్డి సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2, 2026 వరకు నల్గొండ జిల్లా అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల నల్గొండ జిల్లా యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు.శిక్షణలో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ శిక్షణ ధ్రువీకరణ పత్రంతో పాటు రూ.10 వేల విలువైన కిట్ అందజేయనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు.దరఖాస్తులకు చివరి తేదీ:లి అక్టోబర్ 23, 2026, సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే. ఆసక్తి, అర్హత కలిగిన యువతీ యువకులు గడువులోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా యువజన అధికారి సూచించారు.

మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన చిరునామా:
మేరా యువ భారత్ కార్యాలయం,
శివాజీ నగర్, నల్గొండ.
సంప్రదింపు నంబర్లు:
9848666536
9059798602

విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలను అందించాలి

జిల్లా ప్రజలకు మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి దసరా శుభాకాంక్షలు

సూర్యాపేట, అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి :




విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలు, విజయాలను తీసుకురావాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. దృఢమైన సంకల్పం, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సాధ్యమవుతుందనే స్ఫూర్తిని విజయదశమి అందిస్తుందని పేర్కొన్నారు.దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలు చేపట్టిన ప్రతి కార్యంలో విజయం సాధించాలని, కుటుంబాల్లో సంతోషం వెల్లివిరియాలని కోరారు.ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, సానుకూల దృక్పథం, అభివృద్ధి, విజయాలను తీసుకురావాలని మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

విజయదశమి ప్రతి ఒక్కరికీ విజయాలను అందించాలి

జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. దృఢమైన సంకల్పం, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సిద్ధిస్తుందనే స్ఫూర్తిని ఈ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు.దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలు చేపట్టిన ప్రతి కార్యంలో విజయం సాధించాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సానుకూల దృక్పథం, అభివృద్ధి, విజయాలను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో 121 ఉద్యోగాలు!

ఎన్ హెచ్ఎం, ఎన్ యుహెచ్ఎం సహా 16 కేటగిరీల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

అక్టోబర్ 23 నుంచి 28 వరకు దరఖాస్తుల స్వీకరణ

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి:

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం,), పట్టణ జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ యుహెచ్ఎం) సహా వివిధ ఆరోగ్య పథకాల కింద ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. ఆనంద్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్దేశించిన గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

నోటిఫికేషన్ నంబర్ 286/ఈ1/
పోస్టులు.. ఖాళీల వివరాలు
. మెడికల్ ఆఫీసర్ -- 17 పోస్టులు, స్టాఫ్ నర్స్ (బస్తీ దవాఖానాలు) -- 32 పోస్టులు,. సపోర్టింగ్ స్టాఫ్ -- 8 పోస్టులు, ఎం ఎల్ హెచ్ పి / సిహెచ్ఓ / యం వో -- 13 పోస్టులు, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ -- 1 పోస్టు,స్టాఫ్ నర్స్ (ఎన్ సి డి) -- 1 పోస్టు,ఏఎన్ఎం -- 8 పోస్టులు,ల్యాబ్ టెక్నీషియన్ -- 16 పోస్టులు,. ఫార్మసిస్ట్ (ఎన్ యు హెచ్ ఎం) -- 2 పోస్టులు. స్టాఫ్ నర్స్ (ఎన్ యు హెచ్ఎం) -- 17 పోస్టులు,పబ్లిక్ హెల్త్ మేనేజర్ -- 1 పోస్టు,. ఫార్మసిస్ట్ (ఆర్ బి ఎస్ కె) -- 1 పోస్టు,. పి పి యం / ఏ సి ఎస్ ఎం కోఆర్డినేటర్ -- 1 పోస్టు,. ఫార్మసిస్ట్ (జిల్లా హబ్) -- 1 పోస్టు,. ఎన్-మినీహబ్ మేనేజర్ -- 1 పోస్టు
, సపోర్టింగ్ స్టాఫ్ (మినీ హబ్) -- 1 పోస్టు అధికారిక వెబ్‌సైట్: https://medchal-malkajgiri.telangana.gov.inఎంపిక సమయానికి అందుబాటులో ఉన్న ఖాళీలను బట్టి పోస్టుల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కాబట్టి అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు పూర్తి

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి

ప్రజావాణికి 25 దరఖాస్తులు.. అధికారులకు అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ ఆదేశం

సూర్యాపేట, అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ ఆదేశించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయిల్లో అందే ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.పోర్టల్‌లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా అందే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. ప్రతి అధికారి తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను స్థానికంగానే పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రజావాణికి 25 అర్జీలు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 25 దరఖాస్తులు అందినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 12, రెవెన్యూ శాఖకు సంబంధించి ఒకటి, డీపీఓకు రెండు, డీఈఓకు రెండు, ఇతర శాఖలకు సంబంధించి ఎనిమిది దరఖాస్తులు ఉన్నాయని వెల్లడించారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ప్రేమ్ రాజ్, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, సీపీఓ కిషన్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, డీఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి వెంకటరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ప్రజావాణికి 23 దరఖాస్తులు







ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్లు

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అందిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు ఆదేశించారు.సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై బాధితులు, అర్జీదారుల నుంచి మొత్తం లి23 దరఖాస్తులులి స్వీకరించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి మాలతి హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆచరణాత్మక చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత వ్యవధిలోగా పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీకి తగిన ప్రాధాన్యతనిస్తూ, బాధితులకు సత్వర పరిష్కారం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనా సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు





● జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్లగొండ జిల్లా అక్టోబర్ 19 నేటి వెలుగు ప్రతినిధి

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజలు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎం.టి.) విభాగంలో పోలీస్ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ తదితర రంగాల్లో జిల్లా ప్రజలు అభివృద్ధి సాధించి విజయపథంలో ముందుకు సాగాలని కోరారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావంతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఎం.టి. విభాగంలో పోలీస్ వాహనాలకు పూజలు చేశారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అత్యవసర సమయాల్లో సత్వర సేవలు అందించడంలో పోలీస్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.విజయదశమి పండుగ పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, విజయాలను అందించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో నల్లగొండ జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టంగా కొనసాగిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్పీ సీఐ నాగరాజు, డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్, నల్లగొండ వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐలు సంతోష్, శ్రీను, నరసింహ, సురప్ప నాయుడు, హరిబాబు, కళ్యాణ్ రాజ్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Published and owned by **PAMANAGUDNDLA NAVEEN KUMAR,** Printed at **SRI printers** at H.No. 1-47/1, Ganesh Nagar, Dandampelly, Nalgonda , Telangana State : Editor, **PAMANAGUDNDLA NAVEEN KUMAR** : **RNI No. TELTEL 2023/88559**, Cell : **9553276552,**